## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:25 | volume: 1, Issue:25 | శుక్రవారం 22 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

### రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం



భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన, తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ మాస్కోలో కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకుసాగాలన్నారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ ఏడాది చివరలో భారత్‌లో పుతిన్ పర్యటనకు సంసిద్ధత లక్ష్యంతో విదేశాంగ మంత్రి పర్యటన కొనసాగుతోంది. ఈసందర్భంగా ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. ఎక్కువగా, విభిన్నంగా చేయడమే ఇరువురి వాణిజ్యసూత్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని గుర్తుచేసిన ఆయన.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు.

## గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి

-కేంద్రం నుంచి మరింత సహకారం అవసరం...

-మంత్రి సీతక్క విజ్ఞప్తి..



కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని,


మిగితా 7లో...


## ఉప రాష్ట్రపతి రాజీనామా వెనక పెద్ద కథే ఉంది



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఇండియా కూటమి సభ్యులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి నామినీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఉప రాష్ట్రపతి రాజీనామా చేసిన రోజు వేణుగోపాల్ నాకు ఫోన్ చేసి ఉప రాష్ట్రపతి రాజీనామా వెళ్లిపోయారని అన్నారు. ఆయన ఎందుకు రాజీనామా చేశారనే దాని గురించి ఒక పెద్ద కథ ఉంది. మీలో కొందరికి తెలిసి ఉండవచ్చు, కొందరికి తెలియకపోవచ్చు, కానీ దాని వెనుక ఒక కథ ఉంది. రాజీనామా చేసిన ఆయన ఎందుకు దాక్కున్నారనే దాని గురించి ఒక కథ ఉంది. భారత ఉప రాష్ట్రపతి ఒక్క మాట కూడా మాట్లాడలేని పరిస్థితిలో ఎందుకు ఉన్నారు? అకస్మాత్తుగా, రాజ్యసభలో విరుచుకుపడే వ్యక్తి పూర్తిగా మౌనంగా మారిపోయాడు. దీనికి అసలు కారణం వేరే ఉంది." అంటూ రాహుల్ గాంధీ బీజేపీపై కీలక అనుమానాలు వ్యక్తం చేశారు.

## నీళ్లతో నిండిన

### కూకట్‌పల్లి నల్లచెరువు



కూకట్‌పల్లి నల్ల చెరువు వర్షపు నీటితో నిండింది. మంచి నీటితో ఆహ్లాదకరంగా మారింది. ఒకప్పుడు ఎలా ఉండేది. నేడు ఎలా అభివృద్ధి చెందింది అనేది చూడాలనుకుంటే కూకట్‌పల్లి నల్లచెరువును సందర్శించాల్సిందే. కబ్జాల చెర నుంచి బయటపడింది. మురుగును వదిలించుకుంది. పేరుకుపోయిన చెత్తను తొలగించుకుంది. కేవలం నాలుగు నెలల్లో చెరువు రూపురేఖలు మారిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా కనిపిస్తోంది. అక్కడ నివాసం ఉన్న వాళ్లే అచ్చెరవొందేలా కూకట్‌పల్లి నల్ల చెరువు తయారయ్యింది. బోటు షికారుకు చిరునామా అయ్యింది. ఎన్ని ప్రయాశలో.. ఎన్ని ఎదురు దెబ్బలో.. మరెన్ని విమర్శలో.. వీటన్నిటినీ తట్టుకుని పని చేసిన హైడ్రా కష్టానికి ఫలితమైంది. హైడ్రా పని తనానికి నిదర్శనంగా నిలిచింది. చెరువు అభివృద్ధిపట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గొలుసుకట్టు చెరువులతో వరదను నివారించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్న హైడ్రా సిబ్బందిలో ఆత్మవిశ్వాశాన్ని నింపింది. గురువారం నల్ల చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

## మనీలాండరింగ్ కేసులో మరో కీలక పరిణామం

- చార్టర్డ్ అకౌంటెంట్ శరద్ చంద్ర టోష్నీవాల్‌ను అరెస్ట్...
- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్...



హైదరాబాద్ : మనీలాండరింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. చార్టర్డ్ అకౌంటెంట్ శరద్ చంద్ర టోష్నీవాల్‌ను అరెస్ట్ చేశారు ఈడీ అధికారులు. ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచగా శరద్ చంద్ర టోష్నీవాల్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ స్కీమ్ పేరుతో పెట్టుబడిదారులను మోసం చేశారని ఈడీ అధికారులు గుర్తించారు.ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి.. అమాయకులను పెట్టుబడి పెట్టేలా చేసి రూ.792 కోట్లు మోసం చేసినట్లు ఈడీ విచారణలో తేలింది. ఈ స్కామ్‌కి ప్రధాన సూత్రధారి అమర్‌దీప్ కుమార్ కోసం టోష్నీవాల్ పలు నకిలీ లావాదేవీలను నిర్వహించడంతో పాటు.. మనీలాండరింగ్‌లో కీలక పాత్ర పోషించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. శరద్ చంద్ర తన బంధువుల పేర్లపై కంపెనీల్లో వాటాలు కూడా కొనుగోలు చేసినట్లు సమాచారం. నకిలీ డబ్బులను ఇతర కంపెనీలకు తరలించడంలోనూ, దాదాపు రూ 14.81 కోట్ల నగదు రూపంలో మార్చడంలోనూ శరద్ చంద్ర కీలక పాత్ర పోషించినట్లు ఈడీ విచారణలో తేలింది. ఈ కేసులో రూ.18.14 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది ఈడీ. ఇప్పటికే ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్, సోదరుడు సందీప్ కుమార్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.


## మాదాపూర్‌లో రూ.400 కోట్ల విలువైన అక్రమనిర్మాణాలు నేలమట్టం

- కబ్జాకు గురైన పార్కులు, అక్రమణదారుల చెర నుంచి రోడ్డును కాపాడిన హైడ్రా...
- అక్రమంగా వెలిసిన పలు నిర్మాణాల కూల్చివేత...


మిగితా 7లో...


## నాణ్యమైన ఇంజనీరింగ్ కాలేజీలకే

### ఫీజు పెంచుకునే అవకాశం



ఇంజనీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లోపేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజిల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి? అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజనీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం జూన్ 30 న కీలక నిర్ణయం తీసుకుంది. బీటెక్ కోర్సులకు ఈ ఏడాది (2025-26 ) పాత ఫీజులనే కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బీటెక్, బీఈ, ఎంఈ, ఎంటెక్ సహా బి-ఒకేషనల్ కోర్సులకు కూడా ఈ నిర్ణయం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ ఫీజులే 2025-26కు వర్తిస్తాయంటూ జారీ చేసిన జీవో 26ను సవాలు చేస్తూ గురునానక్, గోకరాజు రంగరాజు కాలేజీలతో పాటు సుమారు 11 కళాశాలలు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశాయి. విచారణ జరిపిన న్యాయస్థానం కాలేజీల ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని టీఏఎఫ్ఆర్సీకీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## గవర్నర్ల ఇష్టారాజ్యం చెల్లదు



న్యూఢిల్లీ: రాష్ట్ర శాసనసభ రెండోసారి ఆమోదించి పంపిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపే వీలులేదని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు ఉన్న అధికారాలేమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. "శాసనసభ పునఃపరిశీలనకు బిల్లును తిప్పి పంపాలనే నిర్ణయాన్ని గవర్నర్ ఎంచుకుంటే.. ఆ బిల్లును నిలిపి ఉంచడానికి, రాష్ట్రపతి పరిశీలనకు పంపడానికి వీలు లేదు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్కర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలపడంపై గవర్నర్లకు, తనకు గడువు నిర్దేశిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టు అభిప్రాయం కోరిన అంశంపై రెండో రోజైన బుధవారమూ రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. గవర్నర్ ఏదైనా బిల్లును శాసనసభకు తిప్పి పంపకుండా, ఏ కారణమూ చెప్పకుండా తన వద్దే నిలిపి ఉంచుకున్న పక్షంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు గవర్నర్ల ఇష్టారాజ్యానికి అణిగి ఉండాల్సి వస్తుందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. గవర్నర్ తన ఆమోదాన్ని నిరవధికంగా నిలిపి ఉంచితే మెజారిటీ ప్రజల ఆకాంక్షల ప్రకారం ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వాలు ఎన్నికలతో సంబంధం లేకుండా నియమితుడైన గవర్నర్ దయాదాక్షిణ్యాలకు దాసోహమవుతాయని పేర్కొన్నారు. బిల్లులపై ఏ విచక్షణాధికారాలూ వినియోగించలేనప్పుడు గవర్నర్ వ్యవస్థ పోస్ట్‌మేన్ వ్యవస్థగా మిగిలిపోతుందని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# నానో యూరియా వాడండి అధిక లాభాలు పొందండి...



**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ...**

**రామయంపేట ఆగష్టు 21 (మన వార్తా ప్రతినిధి)** రామయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఆంజనేయులు అనే రైతు పొలాన్ని సందర్శించి నానో యురియా వినియోగాన్ని పరిశీలించారు, నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించారు, రైతులకు నానో యూరియా పై పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నానో యూరియా సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఒక బస్తా యూరియా 500 మిల్లీలీటర్ల నానో యూరియాకు సమానమని, దీని వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చు, ఒక 45 కేజీల యూరియా బస్తాను సుదూర ప్రాంతంలో రవాణా సౌకర్యం లేని పొలాలకు తరలించడం కష్టం కానీ 500 మిల్లీలీటర్ల రూపంలో ఉ



న్నటువంటి నానో యూరియా బాటిల్ ను సులువుగా పొలంకు తీసుకువెళ్లి పిచికారి చేసుకునే అవకాశం ఉంది సాంప్రదాయ యూరియా పంటలకు వేసినప్పుడు కేవలం 30 శాతం మాత్రమే మొక్కలు తీసుకునే అవకాశం ఉంది తద్వారా రైతులు అధిక మోతాదు లో యూరియాను వాడడం వల్ల చీడ పీడలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరిగే అవకాశం ఉందనీ, ఈ నానో యూరియాలో పిచికారి చేయడం వల్ల 80 ఎరువులు మొక్కలకు నేరుగా అందే అవకాశం ఉంది పంటలలో దిగుబడి 8 శాతం పెరిగే అవకాశం ఉంది కావున రైతులు నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి నానో యూరియాను వాడాల్సిందిగా, ఈ నానో యూరియా వాడకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్, శ్రీనివాస్, సందీప్, ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

# నేడు జరిగే వైద్య శిభిరంకు ప్రభుత్వ విప్ కు ఆహ్వానం...



**వేములవాడ ఆగష్టు 21 (మన వార్త ప్రతినిధి )** వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ పాత్రికేయులు మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ శుక్రవారం రోజున జరిగే ఉచిత మెగా వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికారు.వైద్య శిబిర నిర్వహణపై క్లుప్తంగా వివరించారు. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ విష్ణు పాల్గొన్నారు.

# యూరియా కోసం ధర్నా రాస్తారోకో...



**రామయంపేట ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో బిజెపి నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో చేపట్టారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను నాయకులను పోలీసులు సముదాయించే ప్రయత్నం చేయగా కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది, రైతులు మూడు రోజులుగా వేచి చూసిన యూరియా దొరకడం లేదని వారు వాగ్వివాదానికి దిగారు, రైతులు నాయకులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఇంటి వద్ద ఉన్న పనులన్నీ వదిలి పెట్టుకొని యూరియా కోసం తిరిగిన దొరకడం లేదని వచ్చిన కొద్దిపాటి యూరియా సంచులను బ్లాక్ చేసుకొని అధిక ధరలకు అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ రైతులు వరి నాట్లు వేసి నెలరోజులు కావస్తున్న ఇప్పటికీ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించడంలో పూర్తి అభిఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు చలో ఉండడం బాధాకరమని ఒకచోట చెప్పులు వరుసలో పెడితే మరోచోట మహిళలు వరుసలో నిలబడడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని సరిపడా యూరియా 7.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ రాష్ట్రంలో ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పట్టించుకోకుండా వ్యవసాయం మీద అవగాహన లేకనే యూరియా అంది ఇవ్వలేకపోతుందని వ్యాపారులతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టిస్తుందని వారు మండిపడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, మండల ఉపాధ్యక్షులు శ్యామ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంగయ్య ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు శివ లాల్ నాయక్, అధ్యక్షులు శేఖర్, భూత్ అధ్యక్షులు నరేష్ నాయక్, రావుల బాలరాజ్, ఎసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న గుడిలో రుద్రాభిషేకం




**వేములవాడ ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా గురువారం ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేక పూజలు అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ మండపంలో రుద్రాహవనము తర్వాత పూర్ణాహుతి, సాయంకాలం మహా లింగార్చన పూజా కార్యక్రమం జరగనుందని వెల్లడించారు.శ్రావణమాసం ముగుస్తుండడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్



**జమ్మికుంట/ హుజూరాబాద్ ఆగస్టు21( మన వార్త ప్రతినిధి):** వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట,ఆసుపత్రి సుపరిండెంట్ నల్లా నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# బాంబు, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాల తో తనిఖీలు...




**చిన్న శంకరంపేట ఆగష్టు 21 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం గవలపల్లి, చౌరస్తా తోపాటు మండల కేంద్రంలోని పలు హెూటల్లు దుకాణాలతో పాటు మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో బాంబు స్క్వాడ్ మరియు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక ఎస్సై నారాయణగూడ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై నారాయణగూడ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు, గంజాయి, డ్రగ్స్ ,వంటి వాటిని కనిపెట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడం జరిగిందని ఎవరు కూడా మత్తు పదార్థాలకు మగుచుప్పకుండా దూరంగా ఉండాలని ఆయన అన్నారు, ఎక్కడైనా గాంజాయ్ ఉన్నట్టు సమాచారం ఉంటే తమకు తెలపాలని, రాబోయే పండుగలు సందర్భంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు సిబ్బంది రాజు, రాజశేఖర్, రాజు, ఇంటలిజెన్స్ సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.


# వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూంది




**-వేడుక చేసుకునే అద్భుత రత్నాభరణాల సేకరణ...**

**శేరిలింగంపల్లి ఆగష్టు 21 (వాన వార్త ప్రతినిధి)** బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మరియు ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ,వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను సగర్వంగా ఆవిష్కరించింది.ఏ రెండు రత్నాలు,ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన,మహిళల యొక్క వ్యక్తిత్వం,వారి అంతర్గత బలం మరియు స్వీయవ్యక్తీకరణకు ఒక ప్రశంసగా నిలుస్తుంది.వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును,వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను,18 మరియు 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు.ట్రెండీగా, బోల్డ్‌గా మరియు సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్,తేలికైన సిల్హౌట్‌లు ఈ సేకరణలో ఉన్నాయి. వివిధ పాత్రల్లో,విభిన్న సంప్రదాయాల్లో సులభంగా ఒదిగిపోతూ మరియు మారుతున్న కాలానికి అనుగుణంగా సులభంగా మారుతున్న ఆధునిక భారతీయ మహిళలకు ఇవి సరైన ఆభరణాలు.మహిళల బహుముఖ ప్రజ్ఞకు ప్రతి ఆభరణం ఒక ప్రతిబింబం, అంతేకాకుండా సొగసైన,శక్తివంతమైన మరియు నిస్సందేహంగా ప్రామాణికమైనది. అంతర్గతంగా దాగియున్న శక్తికి ఒక ప్రశంసగా,తనదైన ప్రత్యేక మార్గంలో ప్రకాశిస్తూ సంప్రదాయాన్ని గౌరవించే స్త్రీ యొక్క గొప్పతనానికి 'వ్యాన' నిదర్శనంగా నిలబడుతుంది.జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌లో సొగసైన 'వ్యాన' కలెక్షన్‌తో పాటు, అద్భుతమైన రత్నాలు,అన్‌కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శిస్తుంది. ఈ ఫెస్టివల్లో భాగంగా,వినియోగదారులు అన్ని రకాల రత్నాలు,అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7,2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.నియమ నిబంధనలు వర్తిస్తాయి.వ్యాన ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ,వ్యాన అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదు, ఇది మహిళా స్ఫూర్తి యొక్క అనేక ఛాయలకు ప్రశంస.వ్యానలోని ప్రతి రత్నం, మహిళలోని బలం,దయ మరియు వ్యక్తిత్వం యొక్క కథను చెబుతుంది.వ్యాన ఆభరణాలు ధరించే మహిళల మాదిరిగానే, ప్రతి ఆభరణం నిజంగా ప్రత్యేకమైన తేజస్సును ప్రసరింపజేస్తుంది.అని అన్నారు.'జస్ట్ లైక్ మీ' అనే ఆకర్షణీయమైన ప్రచారం ద్వారా ఈ 'వ్యాన' ఆవిష్కరణ విస్తరించబడింది,దీనిలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీనిధి శెట్టి ఉన్నారు,ఆమె 'వ్యాన' స్ఫూర్తికి జీవం పోస్తుంది.బహుముఖ ప్రజ్ఞకు, ఆత్మవిశ్వాసానికి పేరుగాంచిన శ్రీనిధి ఆధునిక భారతీయ మహిళను మూర్తీభవిస్తుంది: ఆక్వామెరిన్ లాగా ప్రశాంతంగా,పింక్ టోపాజ్ లాగా సొగసైనదిగా ఎమరాల్డ్ లాగా శక్తివంతంగా ఉంటూ.ఆభరణాల సేకరణలోని ప్రతి రత్నం ప్రాతినిధ్యం వహించే విభిన్న లక్షణాలను గొప్పగా ప్రతిబింబిస్తుంది.ప్రపంచ సౌందర్యాన్ని భారతీయ ఆత్మతో మిళితం చేసే 'వ్యాన' ఆభరణాలను తయారుచేయడం ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది,మహిళలు తమ నిజమైన స్వభావాన్ని చక్కదనం మరియు విశ్వాసంతో స్వీకరించడానికి ఇది సాధికారత కల్పిస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం,మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూఎస్ఏ, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాల్లో 400కి పైగా షోరూములు కలిగియున్న మలబార్ గోల్డ్ డైమండ్స్, ఆభరణాల వ్యాపార ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటిగా నిలుస్తుంది వైవిధ్యభరితమైన ఆభరణాల సేకరణలకు, రాజీలేని నాణ్యతకు మరియు కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి ప్రసిద్ధిగాంచిన మలబార్ బ్రాండ్, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించుకుంది.26 దేశాల నుండి అంకితభావంతో కూడిన 25,000 మంది బహుభాషా నిపుణులతో కూడిన బృందం మద్దతుతో,ప్రపంచ ఆభరణాల రిటైల్ వ్యాపారంలో తన స్థానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతుంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.కస్టమర్ల సంతృప్తికి,అచంచలమైన నిబద్ధతకు ప్రసిద్ధిగాంచిన మలబార్,తమ కస్టమర్-ఫస్ట్ బెనిఫిట్ సూట్ – సిగ్నేచర్ మలబార్ ప్రామిసెస్‌ను ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటుంది.సవివరమైన వ్యయ విభజనలతో పారదర్శక ధరల పట్టిక,ప్రపంచ వ్యాప్తంగా అన్ని షోరూముల్లో జీవితకాలం ఆభరణాలకు ఉచిత నిర్వహణ మరియు పాత బంగారం,వజ్రాలకు 100 మార్పిడి విలువ అందిస్తుంది. ప్రతి మలబార్ ఉత్పత్తి చేసిన ప్రతి ఆభరణం 100 హయుఐడి ధృవీకరణతో ప్రామాణికతను,సంపూర్ణ పారదర్శకతను నిర్ధారిస్తుంది.కఠినమైన 28-పాయింట్ల నాణ్యత తనిఖీకి లోబడిన వజ్రాలు ధృవీకరణతో లభిస్తాయి.ప్రతి కొనుగోలుకు సంవత్సరం పాటు ఉచిత బీమా పథకం అందించడం ద్వారా రక్షణ కల్పించబడింది.బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్,నైతిక మార్గాల ద్వారా మాత్రమే సేకరణకు కట్టుబడి ఉంది,ధృవీకరించబడిన, అధీకృత మార్గాల ద్వారా సేకరించిన బంగారం మరియు వజ్రాలను మాత్రమే ఉపయోగిస్తుంది. అంతర్జాతీయ ధృవపత్రాలు మరియు కఠినమైన నాణ్యత నియంత్రణ ద్వారా బ్రాండ్ యొక్క సమగ్రత బలోపేతం చేయబడింది,ఇది అద్భుతమైన హస్తకళకు హామీ ఇస్తుంది.ఆభరణాల వ్యాపారానికి అతీతంగా,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సమాజాభివృద్ధిపైహా ప్రభావం చూపించడంలో లోతుగా దృష్టి సారించి విద్య, ఆరోగ్య సంరక్షణ,గృహనిర్మాణం,మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆకలి నిర్మూలన వంటి సి.ఎస్.ఆర్ కార్యక్రమాలకు తాము ఆర్జించిన లాభాలలో 5 కేటాయిస్తోంది.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు...



**రామాయంపేట ఆగష్టు 21(మన వార్తా ప్రతినిధి)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రామాయంపేట మండల పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో రజిని కుమారీ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు, కాంగ్రెస్ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కడతామని, ప్రభుత్వం మెడలు మంచైనా పనులు చేపడతామని వారు హెచ్చరించారు, గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కూడా ఎవరు పరిశీలించలేదని అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్, బిజెపి మాజీ మండలాధ్యక్షులు దయానంద రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బానప్ప గారి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంగయ్య, బీజేవైఎం అధ్యక్షులు శేఖర్, నాయకులు బాలరాజ్, ఏసు రెడ్డి, స్వామి, భాను, బాబు, రజనీకాంత్, చందు, ప్రదీప్ హరీష్ సిద్ధిరాములు, ఆంజనేయులు సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షా రక్షాబంధన్ పై అవగాహన



**గంభీరావుపేట. ఆగస్టు 21 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగము మరియు.కన్వీనర్ సుచరణ్ ఆధ్వర్యంలో వృక్షా రక్షాబంధన్ పై అవగాహనా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన వృక్షా రక్షాబంధన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లను మనం రక్షించినట్లయితే అవి మనలను రక్షిస్తాయని, అందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని రక్షించి పెద్ద చెట్లుగా మారేటట్లుగా చూడాలని కోరారు. ఇట్టి మొక్కలను మీ ఇంటి పరిసరాలలో గాని లేదా సామాజిక భూములలో గాని నాటి ప్రతి మొక్కను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థిని విద్యార్థులకు హితవు పలుకుతూ విద్యార్థిని విద్యార్థుల చేత చెట్లకు రాఖీలను కట్టించారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్,పాక ధర్మపురి,డబ్ల్యూ ఈ సి.కోఆర్డినేటర్ . వి.వాణి, డాక్టర్ ఆదివిష్ణు,డాక్టర్. కె వి బిక్షమయ్య శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,శైలజ, భార్గవి తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కురుమ సంఘం నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలి బుల్లెట్ పాండు



**మొయినాబాద్ ఆగష్టు 21: (మన వార్త ప్రతినిధి)** మండలంలో నూతన కురుమ సంఘం కార్యవర్గని అధ్యక్షుడుని ఎన్నుకోవాలి అని కురుమ సంఘం పాలకవర్గం గడువు ముగిసి రెండు నెలలైన ఇప్పటివరకు కొత్త కమిటీ గాని అధ్యక్షుని గాని ఎన్నుకోలేదు అని ఇప్పటికైనా కొత్త కమిటీని వెయ్యాలని మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల కురుమల ఆధ్వర్యంలో అధ్యక్షుని ఎన్నుకోవ్వాలని అందర్నీ కలుపుపోయే వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వాలని అలాగే కురుమలు సామజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఉండాలన్నారు, తెలంగాణ తొలి రైతంగ పోరాట యోధుడు భూమి కోసం ముక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసి నెలకొరిగిన దొడ్డి కొమరయ్య గారి విగ్రహాని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిహొడిమాండ్ చేసారు

## ఎరువులు విత్తన దుకానాలను తనిఖీ చేసిన అధికారులు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 21 (మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలంలోని పలు ఎరువులు విత్తనాలు దుకాణాలను స్థానిక తహశీల్దార్ మాలతి వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ లు తనిఖీ చేశారు, నానో యూరియా వాడకంతో కలిగే లాభాలపై వారు రైతులకు అవగాహన కల్పించారు, వ్యాపారులు కృత్రిమ కొరతా సృష్టిస్తే వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు, మొదటి దప సాధారణ యూరియా వాడిన రెండవ దఫా మాత్రం నానో యూరియా స్ప్రే చేసుకోవాలని నానో యురియాస్ స్ప్రే చేస్తే మొక్కకు సరియైన ఎరువులు అంది అభివృద్ధి చెంది దిగుమతి ఎక్కువగా వస్తుందని వారు సూచించారు,

## మచ్చబొల్లారం అక్బర్జిగూడా ముస్లిం గ్రేవియార్డ్ వద్ద ఆందోళన



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మన వార్త** :మచ్చబొల్లారం అక్బర్జిగూడా ముస్లిం గ్రేవియార్డ్ వెనుకభాగంలోని కాంపౌండ్ వాల్ దెబ్బతినడంతో సమస్యలు తలెత్తాయి. పైగా, గ్రేవియార్డ్ పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ నుండి మురికినీరు లోపలికి వదలడంతో తీవ్ర ఆందోళనకు దారితీసింది.ఈ ఘటనపై గ్రేవియార్డ్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డంపింగ్ యార్డ్ వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.హిందువుల స్మశానవాటికను తొలగించిన తర్వాత, ఇప్పుడు మా ముస్లిం గ్రేవియార్డ్ పైన కూడా ఇలాంటి చర్యలు జరుగుతున్నాయి. మా గ్రేవియార్డ్‌ను మా ఇళ్ల పరిసరాలుగా భావించి చూసుకుంటున్నాం. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగితే తీవ్రస్థాయిలో ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు.స్థానిక ప్రజలు కూడా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి




**-జోనల్ కమిషనర్ హేమంత్....**
**శేరిలింగంపల్లి ఆగష్టు 21 (వాన వార్త ప్రతినిధి)** ఇ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ వారితో మరియు జోనల్ కి సంబంధించిన అధికారులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించి మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువుతోపాటు ప్రధాన ,అంతర్గత రహదారులను శుభ్రపరచాలని ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని, వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మరియు మెంబర్లుఉన్నారు.

## మా కడుపు కొడితే ఎవరినైనా ఉపేక్షించం



**-మా సంపదను, ఉపాధిని దోచుకుంటే తిరగబడుతాం...**
**-22 బంధుకు సకల జనులు సహకరించాలి...**
**జహీరాబాద్, ఆగష్టు 21 (మన వార్త):** వ్యాపారం పేరుతో వచ్చి మా ప్రాంత ప్రజల కడుపు కొడితే ఉపేక్షించేది లేదని, మా ఉపాధిని, మా జీవన వృత్తులను కొల్ల గొడితే ఊరుకునేది లేదని తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ కౌన్సిలర్, జాగో తెలంగాణ వ్యవస్థాపకులు రాములు నేత అన్నారు. వ్యాపారం పేరుతో ఉత్తర ప్రాంతం నుండి వచ్చి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాసి రకం వస్తువులతో వ్యాపారం చేస్తూ, స్థానిక వృత్తులను, వ్యాపారాలను, ప్రజల జీవన ఆదారాలను కొల్ల గొడుతున్న ఉత్తర భారత అగర్వాల్, మాలి, జైన్ తదితర దోపిడీ వ్యాపారు లను వ్యతిరేకిస్తూ ఆగష్టు 22 న తెలంగాణా బందుకు మద్దతు పలుకుతూ జహీరాబాద్ పట్టణ ప్రైవేట్ హోటల్లో జాగో తెలంగాణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాగో తెలంగాణ వ్యవస్థాపకులు రాములు నేత మాట్లాడుతూ మేము ఎవరిని కూడా గో బ్యాక్ అనడం లేదని, మా ప్రాంతంలో వ్యాపారం, పరిశ్రమలు పెట్టినప్పుడు స్థానికులుగా చట్ట ప్రకారం మా వాటా మాకు కావాలని అడుగుతున్నామని అన్నారు. మీ డబ్బుతో వ్యాపారం చేసి నప్పటికీ మా వనరులతో వ్యాపారం చేసినప్పుడు, మా ప్రభుత్వం మీకు సౌకర్యాలు కల్పిస్తున్నప్పుడు మాకు జీవనాధారం కల్పించ వలసిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చి స్వీటు, పేంటూ లాంటి తక్కువ ధరకు నాసిరకం వ్యాపారాలు చేయడంతో, నాణ్యమైన వస్తువులతో వ్యాపారం చేస్తున్న స్థానికులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్వార్థ పరులైన నాయకుల, అధికారుల అండతో అక్రమ వ్యాపారం చేస్తూ తెలంగాణ వ్యాపారులను, కార్మికులను రోడ్డు పాలు చేస్తున్నారని ఆరోపించారు. రోహింగ్యాలు, ఉగ్రవాదులు, బంగ్లాదేశ్ వారు ఉన్నారంటూ, తెలంగాణ ప్రజలు పని దొంగలంటూ రాష్ట్ర గౌరవాన్ని, ప్రజలను కించ పరిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, సంఘ విద్రోహ శక్తులు ఉంటే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు నిఘా వేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మత మేదైనా, కుల మేదైనా, ఈ దేశ ప్రజలు స్థానిక రాష్ట్రాల్లో ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చని, కానీ అక్కడి ప్రజల కడుపు కొడితే స్థానిక ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు. తీపి పదార్థాల పేరుతో మత్తు పదార్థాలు అమ్ముతున్నారని, శుభ్రత పాటించడం లేదని శానిటరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరిపడా పాల ఉత్పత్తి లేకున్నా, అడ్డగోలు పాల ఉత్పత్తులు ఎలా వస్తున్నాయని రాములు ప్రశ్నించారు. పెద్ద పెద్ద వ్యాపార సంస్థల్లో, పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తోటి మనిషిని చంపి ఆస్తులు కూడ గట్టుకుంటే ధర్మం కాదన్నారు. ఇక్కడి భూ గర్భ వనరులు మట్టి, ఎర్ర రాయిని అక్రమంగా తరలిస్తుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఆగష్టు 22 శుక్రవారం జరిగే తెలంగాణ బందుకు అన్ని వ్యాపార సంఘాలు, కార్మికులు, రాజకీయ నాయకులు, సకల జనులు మద్దతు తెలుపాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జాగో తెలంగాణ వ్యవస్థాపకులు, కార్యవర్గ సభ్యులు రాములు నేత, యండి ఇమ్రాన్, మాదినం శివ ప్రసాద్, ప్యార్ల దశరథ్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## కీర్తి నగర్ కాలనీలో రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి..ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి



**-కీర్తి నగర్ కాలనీవాసుల రోడ్డు సమస్యలు త్వరలో పరిష్కారం కానున్నాయి....**
**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగష్టు 21 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు, మచ్చబొల్లారం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలసి,చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ధర్మకాంట నుండి డీ-మార్ట్, గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్ మెయిన్ ఎంట్రీ వరకు రహదారి సమస్యను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ రహదారి 1520 కాలనీలకు నివాస, వాణిజ్య అవసరాల పరంగా అత్యంత అవసరం అని పేర్కొంటూ, వెంటనే అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అసోసియేషన్ సభ్యులు కూకట్ పల్లి జోనల్ కమిషనర్, ఎస్.ఈ.ని కలిసి సీసీ రోడ్ నిర్మాణం కోసం వినతిపత్రం సమర్పించారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతను, అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధను అభినందించారు.ఈ కార్యక్రమంలో కీర్తి నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ ఫోర్స్ గేట్ తుర్కపల్లి మెయిన్ రోడ్‌లో 8 నెలలుగా వీధి దీపాలు వెలగక ప్రజల ఇబ్బందులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 20 మన వార్త :** అల్వాల్ సర్కిల్లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం తుర్కపల్లి ఎయిర్ ఫోర్స్ గేట్ నుండి తుర్కపల్లి మెయిన్ రోడ్ పై గత 8 నెలలుగా వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు చీకట్లో రోడ్డు గుంతలు, మట్టి బురద కారణంగా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఇటీవల వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది.వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ మహిళలు, విద్యార్థులు బయటకు రావడానికి భయపడుతున్నారు.రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో అంబులెన్స్‌లు,అత్యవసర వాహనాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి.స్థానికులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇంకా స్పందన రాలేదని చెబుతున్నారు. ప్రజల భద్రత కోసం వీధి దీపాలను వెంటనే పునరుద్ధరించడంతో పాటు రహదారి మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలంలో మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తకముందే జిహెచ్ఎంసి విద్యుత్ శాఖలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఎయిర్ ఫోర్స్ గేట్ తుర్కపల్లి రోడ్డులో దీపాలు వెలగక, రహదారి బురదమయమై ప్రజల జీవనానికి ముప్పు ఏర్పడుతోంది.ప్రజల భద్రతే ప్రాధాన్యం అన్న దృష్టితో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం..



**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):** మొక్కల పెంపకం ద్వారా పచ్చదనంతో నే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో పలురకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలను నాటి పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరి.కె. గణేష్ ,. కె. రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగాధిపతి సీ.రాజకుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఇ .రవి, ఎల్.రవీందర్, ఎం. సాయికుమార్,ఎన్. ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీల్ చైర్ అందజేత...



**నార్సింగి ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)**
నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల సిద్దిరాములు రెండు కాళ్లు కోల్పోయిన విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ చంద్రం గౌడ్, స్థానిక గ్రామస్తులతో కలిసి ఆయనను పరామర్శించారు నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శివ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. గురువారం సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన ఇక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేఘన నందురి, రాజశేఖర్ రెడ్డి వారి సహకారం తొ సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా డి. శివ,సభ్యులు శ్రీకాంత్ వీల్ చైర్ అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సందిగారి చంద్రంగౌడ్, గ్రామ నాయకులు నవీన్ కుమార్, బిక్షపతి, నరేష్, చెప్యాల మల్లేశం, వెంకటేశం పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో అత్యవసర ఎలక్ట్రికల్ పనుల పరిశీలన




**వేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని ఇంద్రానగర్ అత్యవసర ఎలక్ట్రికల్ పనుల పరిశీలన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఇంద్రానగర్‌లో అత్యవసరంగా చేపట్టిన మూడు ఫేస్ ఎలక్ట్రికల్ పనులను ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పరిశీలించారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టబడ్డాయి.ఈ కార్యక్రమంలో (ఏ డి ఈ )మొహమ్మద్ హక్, (ఏ ఈ)అఖిల్, లైన్ ఇన్‌స్పెక్టర్ గుప్తా, లైన్‌మ్యాన్ రామకృష్ణ, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, సంపత్, జంథర్, జేడీ నర్సింగ్, ఫరీద్, రాజేష్, ప్రభాకర్, విజయ్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల అవసరాలకు తక్షణమే స్పందిస్తున్న తీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్....**

**హనుమకొండ ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):** గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భం గా హాస్టల్లోని డైనింగ్ హాల్,ప్రాంగణం, స్టోర్ రూమ్,తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు.హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు,పప్పులు,వంట నూనెలు,తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్,వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్,నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు.దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు.విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్,వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు.అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ రాజన్న ఆలయంలో 34 రోజుల హుండీ లెక్కింపు రూ.1.97 కోట్లు ఆదాయం



**వేములవాడ ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)**
ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన 34 రోజుల హుండీ లెక్కింపులో ఆలయానికి రూ.1,97,54,588 ఆదాయం సమకూరింది. భక్తుల విరాళాలతో భర్తీ అయిన హుండీని మేళకువగా లెక్కించారు. హుండీ లెక్కింపులో మిశ్రమ బంగారం 170 గ్రాములు, మిశ్రమ వెండి 10 కిలోల 300 గ్రాములు కూడా లభించాయి. ఈ లెక్కింపులో కార్యనిర్వహణాధికారి రాధాబాయి, కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏ ఈ ఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీఎఫ్ మరియు హొంగార్డు సిబ్బంది పర్యవేక్షించారు. భక్తుల సమర్పణల లెక్కింపులో పారదర్శకతను పాటిస్తూ, శ్రీరాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఎం.జి. నగర్‌లో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య పరిష్కారం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 21 మన వార్త :** మల్కాజిగిరి నియోజకవర్గంలోని మచ్చబొల్లారం 133వ డివిజన్ ఎం.జి. నగర్ సర్వేశ్వరుని గుట్ట వద్ద తాగునీటి పైప్‌లైన్ వాల్వ్ లీకేజీ సమస్యకు పరిష్కారం లభించింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవడంతో సమస్య సత్వరమే పరిష్కరించబడింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు అమర్, జావీద్, చెలిమెల మహేష్, శోభన్, అజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు 21 రోజు భిక్ష...



**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):** శ్రావణమాసంలో హనుమాన్ మాల ధారణ స్వాములకు 21 రోజు భిక్ష కార్యక్రమం పొనగంటి మమత - రవికుమార్ దంపతులు నిర్వహించారు.పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయం లో గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా శ్రావణమాసం లో హనుమాన్ స్వాముల మాలధారణ చేసిన స్వాములకు మోత్కులగూడెం కుచెందిన పొనగంటి రవీందర్, మమత దంపతులు 21 రోజు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణకై కృషి చేస్తూ అనేక విధాల సేవలు చేస్తున్నటువంటి ఈ లాంటి సేవలు మరెన్నో చేయాలని కోరుతూ మమత రవికుమార్ దంపతులను హనుమాన్ మాలధారణ స్వాములు సత్కరించారు.


# గణేష్ మండపాల నిర్వాహకులంత ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి



**-కోహెడ ఎస్సై అభిలాష్....**

**కోహెడ, ఆగష్టు21,మన వార్త రిపోర్టర్(రాజేందర్ )**
గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన శీశ్రీఅఎవజూశీఖ్రీ.ంజూశీశ్రీఅఎవ.న్రశీజ.అఅ% పోర్టల్ లో ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కోహెడ మండల ఎస్సై అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తిచేసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని,నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని,నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని చెప్పారు.పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణి




**గజ్వేల్ ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహారంలో భాగంగా గురువారం తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు అరటిపండ్లు బ్రెడ్, పంపిణీ చేశారు అనంతరం 20 మందికి దుస్తులు అందజేశారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్ పరమేశ్వర చారి,లయన్ మల్లేశం గౌడ్,లయన్ కుమారస్వామి మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం అందజేయడం జరుగుతుందని, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దుర్గా ప్రసాద్,లయన్ గుడాల రాధాకృష్ణ, రాజారాం, దొంతుల సత్యనారాయణ, తాటి రాములు,సయ్యద్ మతీన్,శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిహౌస్ కీపింగ్ కొత్త టెండర్ వర్క్ ప్రారంభించిన ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్ షాప్,బి పవర్ హౌస్,సబ్ స్టేషన్ ల వద్ద హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కొత్త వర్క్ శ్రీ ఎం నరసింహారావు కి రాగా అట్టి వర్కును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ రామ్ శంకర్ కాంట్రాక్టర్ ఎం నరసింహారావు సూపర్వైజర్ సాయి రవి మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు



**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.....**

**గజ్వేల్ ఆగస్టు 21 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్,వివిధ ప్రాంతాల ప్రముఖులు తలకొక్కుల లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, 79వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తలకొక్కుల లక్ష్మణ్ కుమారులు దుర్గాప్రసాద్, మధు సూధన్ మాట్లాడుతూ మా తండ్రి తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన తలకుక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ కు అండగా ఉంటూ మరిన్ని సేవలు చేయడం జరుగుతుందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని మా తండ్రి తలకొక్కుల లక్ష్మణ్ కు, ముక్కోటి దేవతల తో పాటు మీ అందరి దీవెనలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ బంగారు మైసమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందని అన్నారు, తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంతోమందికి బుక్ మెటీరియల్స్ అందజేస్తూ, బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను ముున్ముందు అలాగే కొనసాగిస్తామని,సేవలు విస్తృత పరుస్తామని అన్నారు.

# విద్యార్థులకు అందజేసిన 'మోదీ కానుక'



**మల్యాల, ఆగష్టు 21(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలంలోని తాటిపెల్లి, బల్వంతాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు 'మోదీ కానుక' పేరుతో గురువారం డీఈవో రాము, జిల్లా బిజెపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి సైకిళ్లను పంపిణీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మండలంలో మొత్తం 247 సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. పేద విద్యార్థులు ఆటోలు, బస్సుల్లో వెళ్లే ఆర్థిక స్తోమత లేక వీటిని అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశంగౌడ్, ఎంఈఓ జయసింహ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాయకులు బింగి వేణు, గాజుల మల్లేశం. పిల్లి రాజశేఖర్, బొట్ల ప్రసాద్, రాచర్ల రాములు, సంఘని రవి, కొను శ్రీనివాస్, హరీష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి...




**-చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్....**

**చిన్న శంకరంపేట ఆగష్టు 21(మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, వినాయక చవితి పండుగను శాంతియుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు, అదే విధంగా డిజె సౌండ్ పెట్టకూడదని ఎవరైనా డీజే సౌండ్ ఏర్పాటు చేస్తే డీజే బాక్స్ లతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని, యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు,

# ఘనంగా గణపయ్య పండుగను జరుపుకోవాలి...



**-ప్రశాంత వాతావరణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను చేపట్టాలి...**

**-భక్తి శ్రద్ధలతో మత సామరస్యానికి ప్రతీకలుగా వేడుకలను జరుపుకోవాలి...**

**-సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఘనంగా గణేష్ ఉత్సవాలు , మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురు వారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన శాంతి సమావేశ కమిటీలో డిసిపి ఆకాంక్ష యాదవ్ , ఏసిపి రాహుల్ రెడ్డి , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి , మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ , డిసిపి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్ -నబీ , గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు , అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండలి ప్రతినిధులు , శాంతి కమిటీ సభ్యులు , ముస్లిం మత పెద్దలు , మండపాల నిర్వాహకులు అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ట్రాన్స్ కో ఇరిగేషన్ , ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ , మత్స్యశాఖ ఫైర్, మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గణేష్ ఉత్సవాలను కనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ లలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో మీటింగ్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీలు జరిగేటప్పుడు మందోబస్తు కోసం ఇంటిమేషన్ ఇవ్వాలన్నారు.గ్రంథాలయం చైర్మన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక గా వేడుకలు జరిగేలా మా వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి వివిధ శాఖల అధికారులు, గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి మత్తు పదార్థాల అక్రమ రవాణా నిరోధించడానికి తనిఖీలు...



**నార్సింగి ఆగష్టు 21(మన వార్త ప్రతినిధి)** జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాల తో పట్టణ పరిధి లోని జాతీయ రహదారి 44 పై ఉన్న దాబా హోటళ్ళు, పాన్ షాప్, తదితర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ, అక్రమార్జన నే ధ్యేయంగా నిషేధిత గంజాయి, మత్తు పదార్థాల రవాణా చేసే వారిని పట్టుకోవడానికి వాహన తనిఖీల తో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఏదేని వ్యక్తులు, పాన్ షాప్, కిరాణా షాపు, ఇతర చోట్లలో నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, మత్తు పదార్థాలు లేని ప్రాంతంగా మండలాన్ని తీర్చిదిద్దడం లో ప్రజలు సహకరించాలని ఎస్ఐ బీమరి సృజనహొకోరారు.


# పోష్ చట్టంపై అవగాహన కరపత్రాల ఆవిష్కరణ...



**-మహిళలపై లైంగిక వేధింపుల నివారణ,నిషేధం,పరిష్కార చట్టం 2013 పట్ల అవగాహన కల్పించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ , నిషేధం , పరిష్కార చట్టం 2013 పట్ల అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. పోష్ చట్టం పుస్తకం , వాతావరణ మార్పులపై అవగాహన కరపత్రాలు ఆవిష్కరణ. పని ప్రదేశంలో మహిళలందరికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత యజమాని , యాజమాన్యాలదేనన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులు , ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఈ చట్టం పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఆక్షన్ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు సంస్థను ఈసందర్భంగా అభినందించారు. జిల్లాలో అన్ని సంస్థల్లో అంతర్గత కమిటీలు ఏర్పాటు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఆక్షన్ ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్ సురుపంగ శివలింగం విజ్ఞప్తి మేరకు పోష్ చట్టం పుస్తకాలు , వాతావరణ మార్పులపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం...




**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ తిరుమల తిరుపతి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో గురువారం రోజు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను మత్స్య శాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు , మహిళామణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్య శాఖకు ఉచిత్య చేపపిల్లల పంపిణీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 120 కోట్లను మంజూరు చేసి నందుకుగాను , అందులో మన యాదాద్రి భువనగిరి జిల్లాకు 2.8 కోట్లను ఇచ్చినందకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వాకిటి శ్రీహరికి , మెట్టు సాయికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా మహిళ మత్స్య పారిశ్రామిక సొసైటీ శాఖ మందనపల్లి వారికి సంఘం యొక్క ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నూతన మున్సిపల్ కార్యాలయ భవన భూమిపూజ...



**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కేంద్రంలో నూతన మున్సిపల్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం రోజు ఉదయం భూమీ పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9 , 10 , 12 వార్డుల నుండి యాదగిరిగుట్టకు అనుసంధానమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చేంజ్ పోస్ట్ వెనుకాల వరకు సీసీ రోడ్డు నిర్మాణ ప్రారంభ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ అధికారులు , ఆలయ సిబ్బంది , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో యూరియాకు టోకెన్లు...




**చిన్న శంకరంపేట ఆగష్టు 21 (మన వార్తా ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలం మదూరు ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు వేలాదిగా అక్కడికి తరలివచ్చారు, సొసైటీ కార్యాలయం వద్ద రైతులకు టోకెన్ ఇవ్వడంతో భారీగా ఒక వైపు మహిళలు మరోవైపు పురుషులు క్యూలో నిలబడి ఉన్నారు, వరుసలో నిలబడ్డ రైతులందరికీ పోలీస్ పహారాలో టోకెన్లను అందజేశారు, విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్ సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకొని రైతులందరికీ టోకెన్లను అందజేశారు, సొసైటీ కార్యాలయం వద్ద మందు సంచులు ఇవ్వడంతో రైతులు అయోమయానికి గురయ్యారు, వ్యవసాయ పొలాల వద్ద పనులు చేసుకుంటున్న సమయంలో యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకొని పొలాల వద్ద నుండి నేరుగా సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చి వరుసలో నిలబడ్డామని గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ కూడా ఇబ్బందులు ఎదుర్కోలేమని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోనే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టడం లేదా మనుషులము లైన్లో నిలబడి యూరియా కోసం ఆందోళనలు చేపట్టడం జరిగిందని, మళ్లీ అదే పరిస్థితి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు, ఓవైపు అధికారులు యూరియా కొరత లేదని చెప్తున్నా ఇక్కడ మాత్రం యూరియా అందడం లేదని ఐదు ఎకరాలు ఉన్న రైతుకు ఒక ఆధార్ కార్డు ద్వారా ఒక యూరియా బ్యాగు ఇవ్వడం చాలా బాధగా ఉందని నాటు వేసి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికి యూరియా అందకపోవడంతో రైతులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు, వ్యవసాయ పొలాల వద్ద మహిళా రైతులు కూలి పనులు చేస్తుంటే యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకొని మహిళా కూలీలను వరుసలో నిలబెట్టి యూరియా సంచులు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలనిహొవారు కోరారు.

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన బోధననందించాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం నందనం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్ లో మొత్తం విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సంవత్సరం ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయ అని టీచర్స్ అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్స్ పెరిగాయా అని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ బుక్ లో ఉన్న పాఠాలు చదివించారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని , మళ్లీ గ్రామంలో బడి బాట చేసి కొత్త విద్యార్థులు జాయిన్ అయ్యేలా చూడాలి అన్నారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్ వాడి కేంద్రానికి ఎంత మంది పిల్లలు వస్తున్నారని , గర్భిణి స్త్రీ లు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు పిల్లలకి , బాలింతలకి , గర్భిణీ స్త్రీ లకి పౌష్టికహారం అందిస్తున్నారా..లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్ వాడి లో పిల్లల సంఖ్య పెరిగేలా చూడాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థకి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...



**-విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి...**
**-పాఠశాలకు ఉపాధ్యాయుల హాజరుపై కలెక్టర్ ఆరా...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వం విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని , విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి , స్కూల్ లో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారని , అందరూ విధులకు హాజరయ్యారా..లేదా అని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. పదవ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువు తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పదవ తరగతిలో సబ్జెక్ట్ ల వారీగా సిలబస్ ఎంత వరకు పూర్తి చేశారని తెలుసుకున్నారు. గత సంవత్సరం లో 10 వ తరగతిలో పాస్ ఎంత మంది విద్యార్థులకు పర్సంటేజ్ ఎంత వచ్చిందని అడిగారు. ఈసంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా టీచర్లు కృషి చేయాలని , ఇప్పటినుండే వాళ్ళకీ అర్థమయ్యేలా బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనకబడి ఉన్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...




**- శ్రీకృష్ణాష్టకం ఆలపించిన విద్యార్థులు...**
**- ఆకట్టుకున్న శ్రీకృష్ణ గోపిక వేషధారణలు......**
**- అలరించిన నృత్యాలు.....**
**చందుర్తి, ఆగస్టు 21, (మన వార్త)** చందుర్తి మండలం జోగపూర్ గ్రామం లో వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గోపిక శ్రీకృష్ణ వేషధారణలో అలరించారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేకతను ఇంగ్లీషులో ఉపన్యాసించారు. మొదటగా గోపికమ్మలు శ్రీకృష్ణాష్టకం పఠించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోపికా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు నృత్య కార్యక్రమం నిర్వహించారు. గోపికలు ఉట్టిని లాగుతుండగా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న చిన్ని కృష్ణులు ఉట్టిని కొట్టారు.. కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ.... పిల్లలకు చిన్ననాటి నుండి ఆధ్యాత్మికత భక్తి భావాన్ని నేర్పించాలని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత కార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , పౌర సరఫరాల శాఖ అధికారులు , స్థానిక ఎమ్మార్వోతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని అందజేస్తుందని , గత ప్రభుత్వం లబ్ధిదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని వారు తినలేక కక్కలేక అమ్ముకునే వారని కానీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డ్ దారులకు ప్రతి మనిషికి ఆరు కిలోలు చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాదాసీదా మధ్య తరగతి వ్యక్తులు నాలుగు వేలు నోటిలోకి పోతున్నాయంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుణ్యమేనని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో , అధికారులు , నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలపై ఎమ్మార్వోకు బీజేపీ నాయకుల వినతి పత్రం..




**ఇల్లంతకుంట,ఆగస్టు 21: (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం తహసీల్దార్‌ను కలిసి,మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను స్థానిక తహసీల్దార్ ఫారుక్ కు వివరించారు.పెద్దలింగాపూర్ శివారులో 11/6 కెనాల్ పనులను పూర్తి చేయడం,కృతిమ యూరియా కొరత నివారించడం,అర్హులకు 'ఇందిరమ్మ ఇళ్లు'మంజూరు చేయడం, గ్రామాల బస్టాండ్‌ల వద్ద మరుగుదొడ్లు నిర్మించడం,వర్షాల కారణంగా దెబ్బతిన్న మట్టి రహదారులను మరమ్మతు చేయడం, దోమల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవడం,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ సమర్థవంతంగా అందించడం,మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయడం వంటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు డి.సిట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తక్క,రోండ్ల మధుసూదన్ రెడ్డి,మామిడి హరీష్,అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్,మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్,లంకుంజు చంద్రం,గైని శ్రీనివాస్ గౌడ్,పినికాసి అనిల్,బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి వేణుగోపాల్,గుంటి వేణు,కూనవేణి బాలరాజు,కుడుముల శ్రీహరి,అలాగే ఇతర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదు...



**-తహశీల్దార్ గ్రేసీ బాయ్..**
**నార్సింగి ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)** రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు సరిపడా యూరియా అందివ్వడం జరుగుతుందని, తహశీల్దార్ గ్రేస్ బాయి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వ్యవసాయం 5747 ఎకరాలలో సాగుతుందని అందుకోసం 633 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 341 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి రావడం జరిగిందని, ఇంకా 292 మెట్రిక్ టన్నుల యూరియా కూడ సజావుగా సరఫరా జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. గురువారం ఆగ్రోస్ ఎరువుల కేంద్రంలో యూరియా వస్తుందని, రైతులు పంటకు ఇప్పుడు ఉన్న అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని, పంటలో రెండో దఫా వాడేందుకు ఇప్పుడే నిలువ చేసుకోవద్దని అన్నారు. రైతులకు అవసరం ఉన్నంత మేర యూరియా సరఫరా ఖచ్చితంగా జరుగుతుందని, రైతులు అపోహలు నమ్మి ఆందోళన పడవద్దని తహశీల్దార్ గ్రేసీ బాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విజృంభన, దివ్య, పాల్గొన్నారు

# స్వర్ణగిరి శ్రీవారికి తిరుప్పావడ సేవ...



**-ఘనంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని , లడ్డు , వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం మాడవీధులలో స్వామి వారిని ఊరేగిస్తూ తిరివీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం దీప కాంతుల నడుమ ఉయ్యాలపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీనివాసుడు. చూసి తరించిన భక్తజనం. ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 21 (మనవార్త ప్రతినిధి )**సుజాతనగర్ :వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతిష్టలు, మండపాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను సుజాతనగర్ పోలీస్ స్టేషన్ వద్ద సమావేశపరచినట్లు ఎస్ఐ ఎం.రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళిని వివరించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టకు పోలీస్ అనుమతి తప్పనిసరి, ఆన్‌లైన్ లింక్ ద్వారా ముందుగానే పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద అనుమతించిన పరిమితిలోనే లౌడ్ స్పీకర్లు వినియోగించాలి. రాత్రి 10 గంటల తరువాత బిగ్గరగా పాటలు, డీజేలకు నో అనుమతి. ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ప్రత్యేక అనుమతి తీసుకోవాలని సూచించారు. రోడ్లకు అడ్డంగా మండపాలు నిర్మించరాదు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భద్రత కోసం ప్రతిరోజూ ఒక కమిటీ సభ్యుడు రాత్రి సమయంలో తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి. విగ్రహ ప్రతిష్ట, విసర్జన తేదీలను పోలీసులకు ముందుగానే తెలియజేయాలి. వేడుకలు సామరస్యపూర్వకంగా నిర్వహించాలని, వివాదాలు తలెత్తకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక ఉత్సవాలను శాంతి భద్రతలతో, సామరస్య వాతావరణంలో విజయవంతంగా జరుపుకునేలా ప్రతి కమిటీ కృషి చేయాలని ఎస్ఐ రమాదేవి తెలిపారు.

# అందుకే సినిమాలు తగ్గించాను



నటిగానే కాకుండా నిర్మాతగానూ సరికొత్త కథలను ప్రేక్షకులకు అందిస్తూ అగ్ర కథానాయిక సమంత ప్రశంసలు అందుకుంటున్నారు. తాజాగా ఈ బ్యూటీ ప్రముఖ మ్యాగజైన్ 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన విషయం తెలిసిందే. ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమని సమంత చెప్పారు. 15 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటోన్న ఆమె ప్రస్తుతం సినిమాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు నాలో ఎంతో మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఫిట్‌నెస్, సినిమాలు రెండిటిపైనా దృష్టిపెట్టాను. మంచి సినిమాలు, సిరీస్‌లలో భాగమయ్యాను. అవన్నీ కేవలం ప్యాషన్ కోసమో, గుర్తింపు కోసమో చేసేవి కావు. అన్నీ నా మనసుకు దగ్గరగా ఉన్న కథలే" "తక్కువ ప్రాజెక్ట్‌లు చేయాలని నిర్ణయించుకున్నా. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నా. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయను. నా శరీరం చెప్పేది వినాలని తెలుసుకున్నా. అందుకే పనిని తగ్గించుకున్నా. కానీ, తక్కువ చేసినప్పటికీ ప్రేక్షకుల మనసుకు నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్ట్‌ల సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది" అని చెప్పారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత అందులో వచ్చే ప్రశంసలతో పాటు విమర్శలను కూడా స్వీకరించగలగాలని తెలిపారు. "నేను సామాజిక మాధ్యమాల్లో సాధ్యమైనంత వరకు వాస్తవంగా ఉండడానికి ప్రయత్నిస్తాను. కామెంట్స్‌లో వచ్చే ప్రశంసలకు ఎలా ఆనందిస్తామో.. ట్రోలింగ్, నెగెటివ్ కామెంట్స్‌ను కూడా అంతే హుందాగా స్వీకరించగలగాలి. మీరు దాన్ని కంట్రోల్ చేయగలగాలి కానీ, అది మీ జీవితాన్ని పూర్తిగా నియంత్రించకూడదు" అని తెలిపారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# బోల్డ్ సీన్స్‌తోనే నాకు అవకాశాలు



సినిమా ప్రపంచం అనగానే మనకు గుర్తుకొచ్చేది గ్లామర్. హీరోయిన్లకు అవకాశాలు రావాలంటే అందాలు, స్టైల్, హాట్ లుక్స్ ప్రదర్శించాల్సిందే అన్న మాట ఎప్పటి నుంచో వినిపిస్తోంది. కానీ అందాల ప్రదర్శనతో పాటు మంచి నటన, అదృష్టం కూడా కలిసొస్తేనే వారు స్టార్ హీరోయిన్లుగా ఎదుగుతారు. కేవలం గ్లామర్ మీద ఆధారపడితే ఒకట్రెండు సినిమాలకే పరిమితమవ్వాల్సి వస్తుంది. అలాంటి ఉదాహరణలతో పాటు గ్లామర్ లేకుండా కూడా స్టార్ హీరోయిన్లుగా ఎదిగిన సావిత్రి, సౌందర్య లాంటి నటి మణులు ఉన్నారు. నేటితరం ప్రేక్షకులను తన నటనతో కట్టిపడేసిన కీర్తి సురేష్ కూడా తొలినాళ్లలో చాలా పద్ధతిగా కనిపించింది. కానీ ఇప్పుడు పోటీని ఎదుర్కొని అవకాశాలు దక్కించుకోవాలంటే గ్లామర్ కూడా అవసరమని అర్థం చేసుకుంది. ఈ నేపథ్యంలో మిల్కీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా ను ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. అమాయకమైన ముఖకవళికలు, పాలలాంటి శరీర కాంతి, లేలేత అందాలతో తన కెరీర్ ప్రారంభంలో చాలా క్యూట్‌గా కనిపించిన తమన్నా, 20 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతోంది. తొలి సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఆమె, కొంతకాలం తర్వాత అవకాశాలు తగ్గిపోవడంతో రూట్ మార్చుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే ఆమె గ్లామర్ వైపు అడుగులు వేసింది. ఆ మార్పే ఆమె కెరీర్‌కు కొత్త ఊపిరి నిచ్చింది. సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా తమన్నా తన గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకుంది. ఐటెం సాంగ్స్‌లో తన హాట్ డ్యాన్స్ మూవ్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. 'జైలర్', వంటి సినిమాల్లో ఐటెం సాంగ్స్ చేసిన ఆమె నార్త్ నుంచి సౌత్ వరకు తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంది. ఘాటు రొమాన్స్ సీన్స్, లిప్‌లాక్‌లతో వెండితెరకు వేడి పుట్టించింది. ఇక సోషల్ మీడియాలో అయితే తమన్నా హాట్ హాట్ ఫోటోషూట్స్ రెగ్యులర్‌గా వైరల్ అవుతుంటాయి. ఆమె నడుము అందాలకే ప్రత్యేకమైన అభిమాన గణం ఉందనడం అతిశయోక్తి కాదు.

# షారుఖ్ టెన్షన్ తగ్గించిన ఆర్యన్



బాలీవుడ్ స్టార్ హీరోలకు వారసత్వం అంతగా కలిసి రావడం లేదనేది వాస్తవం. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ వరస ఫెయిల్యూర్స్ తో సతమతమవుతున్నాడు. నెక్స్ట్ సినిమాకు బయ్యర్లు లేక మళ్ళీ ఓటిటికి వెళ్లే ఆలోచనలో ఉన్నారట. సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ ది సైతం ఇదే సమస్య. ఫ్లాపుల సంగతి పక్కనపెడితే కనీసం యావరేజ్ అనిపించుకునేలా నటించలేకపోతున్నారు. అమితాబ్ బచ్చన్ అంతటి లెజెండరీ స్టార్ కు ఈ తిప్పలు తప్పలేదు. అభిషేక్ బచ్చన్ ఎంత మంచి నటుడు అయినా టాప్ లీగ్ లోకి వెళ్లలేకపోయాడు. తనకంటూ ఫాలోయింగ్ ఏర్పరుచుకోలేదు.ఇప్పుడు షారుఖ్ ఖాన్ వంతు వచ్చింది. కొడుకు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తన డైరెక్షన్ లో రూపొందిన బ్యాడ్స్ అఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్ సెప్టెంబర్ లో రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ లాంచ్ జరిగింది. కంటెంట్ చూసిన విమర్శకులు ఆశ్చర్యపోతున్నారు. ఒకప్పుడు నార్కోటిక్స్ కేసులో జైలుకు వెళ్లొచ్చిన కుర్రాడు ఇతనేనా అంటూ షాక్ అవుతున్నారు. హిందీ పరిశ్రమలో ఉన్న గుడ్ అండ్ బ్యాడ్ ని ఈ సిరీస్ ద్వారా ఆర్యన్ ఖాన్ చూపించబోతున్నాడు. ఇతని పనితనాన్ని మెచ్చుకున్న సల్మాన్ ఖాన్, రణ్వీర్ సింగ్ స్పెషల్ క్యామియోలు చేయడం అంచనాలు పెంచుతోంది. ఒకప్పుడు ఇదే ఆర్యన్ వల్ల తప్పు చేసినా చేయకపోయినా కారాగారంలో చూడాల్సి వచ్చి నరకం అనుభవించిన షారుఖ్ ఖాన్ కి ఇప్పుడు పుత్రోత్సాహం దక్కేలా ఉంది. రిలీజ్ వచ్చే నెల కాబట్టి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రూపం, గొంతు తండ్రి పోలికలను పుణికి పుచ్చుకున్న ఆర్యన్ ఖాన్ కు నటన కంటే దర్శకత్వం మీదే ఎక్కువ మక్కువట. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొడుకు జేసన్ సంజయ్ సైతం ఇదే తరహాలో సందీప్ కిషన్ ని హీరోగా పెట్టి ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. జూనియర్ పవన్ అకీరా నందన్ కూడా యాక్టింగ్ కంటే మ్యూజిక్ మీద ఎక్కువ మక్కువ చూపించడం ఈ మధ్య చూస్తున్నాం.

# వన్డే ర్యాంకింగ్స్‌లో

## రోహిత్, కోహ్లీ మిస్సింగ్..




భారత క్రికెట్ అభిమానులకు షాకింగ్‌గా అనిపించే ఒక వార్తను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేర్లు కనిపించలేదు. ఈ ఇద్దరూ భారత క్రికెట్‌కు నిలువుటద్దాల్లాంటి వారు. రోహిత్ తన అద్భుతమైన కెప్టెన్సీతో, విరాట్ తన అద్భుతమైన బ్యాటింగ్ ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. అటువంటి స్టార్ ఆటగాళ్లు ర్యాంకింగ్స్‌లో కనిపించకపోవడం సహజంగానే అభిమానుల్లో ఆశ్చర్యాన్ని రేకెత్తించింది.అసలు ఈ విషయం ఎందుకు జరిగింది అనే ప్రశ్న చాలామందికి వస్తోంది. దీని వెనుక కారణం ఐసీసీ ర్యాంకింగ్ నిబంధనల్లోనే దాగి ఉంది. ఆటగాళ్ల ర్యాంకింగ్స్ అనేది వారు ఆడిన మ్యాచ్‌ల సంఖ్య, ప్రదర్శన స్థాయి, క్రమంగా ఆటలో కొనసాగుతున్న ఫామ్ ఇలా పలు అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఐసీసీ నియమాల ప్రకారం, ఒక ఆటగాడు ర్యాంకింగ్స్‌లో కొనసాగాలంటే కనీసం ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో కొన్ని మ్యాచ్‌లు ఆడాలి. లేనిపక్షంలో అతని పేరు ఆటోమేటిక్‌గా ర్యాంకింగ్స్‌లోంచి తొలగిపోతుంది. ఐసీసీ విడుదల చేసిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరి పేర్లు టాప్-10లో లేవు. గత వారం ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ 756 పాయింట్లతో రెండో స్థానంలో, విరాట్ కోహ్లీ 736 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడు భారత ఆటగాళ్లలో శుభ్‌మన్ గిల్ 784 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. శ్రేయస్ అయ్యర్ 704 పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ రెండో స్థానంలో ఉన్నాడు. టాప్-20లో ఉన్న మరో భారత ఆటగాడు కేఎల్ రాహుల్ 638 పాయింట్లతో 13వ స్థానంలో ఉన్నాడు. ఆగస్టు 20న విడుదలైన ర్యాంకింగ్స్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ మాత్రమే టాప్ 10లో ఉన్నారు.అయితే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఐపీఎల్ 2025 తర్వాత ఏ మ్యాచ్ ఆడలేదు. భారత జట్టు తరపున వారి చివరి మ్యాచ్ మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కావడం గమనార్హం. ఈ టోర్నమెంట్‌లో రోహిత్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి పదేళ్ల తర్వాత భారత్‌కు ఐసీసీ వన్డే ట్రోఫీని అందించారు. కోహ్లీ కూడా గ్రూప్ దశల్లో అద్భుతంగా రాణించారు.

# హాకీ ఆసియా కప్‌కు బలమైన జట్టును

## ప్రకటించిన హాకీ ఇండియా




బిహార్ వేదికగా త్వరలో ప్రారంభంకానున్న పురుషుల ఆసియా కప్‌కు భారత హాకీ జట్టును హాకీ ఇండియా బుధవారం ప్రకటించింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. మొత్తం 18 మంది ప్లేయర్లను ఎంపిక చేశారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 7 వరకు ఆసియా కప్ జరగనుంది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఈ నెల 29న చైనాతో తలపడనుంది. ఆ తర్వాత 31న జపాన్‌తో, సెప్టెంబర్ 1న కజకస్థాన్‌లను ఎదుర్కోనుంది. ఆసియా కప్ గెలవడం భారత్‌కు చాలా కీలకం. కాబట్టి, ఈ టోర్నీకి హాకీ ఇండియా బలమైన జట్టును ఎంపిక చేసింది. మిడిఫీల్డ్, డిఫెన్స్, ఎటాక్ ఇలా అన్ని విభాగాల్లో సమతుల్యతను పాటించింది. అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపింది. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన భారత జట్టులో ఉన్న జర్మన్‌ప్రీత్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, మన్‌దీప్ సింగ్, వివేక్ సాగ్ ప్రసాద్, రాజ్ కుమార్ పాల్, సుమిత్, అమిత్ రోహిదాస్ వంటి ప్లేయర్లు ఆసియా కప్‌కు ఎంపిక చేశారు. అయితే, మిడిఫీల్డర్ షంషేర్ సింగ్‌కు చోటు దక్కలేదు. వెన్ను గాయంతో రిహాబిలిటేషన్‌లో ఉన్న గుర్జాంత్ సింగ్ కూడా ఆసియా కప్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం భారత జట్టు ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది. ఆసియా కప్‌లో భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకు 8సార్లు ఫైనల్‌కు చేరుకుంది. అందులో మూడుసార్లు(2003, 2007, 2017) టైటిల్ సాధించింది. 2022లో జరిగిన గత ఎడిషన్‌లో మూడో స్థానంలో నిలిచింది. చివరిసారిగా 2017లో విజేతగా నిలువగా 8 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని భారత్ భావిస్తున్నది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## మైనింగ్ అధికారుల దాడులు పలు వాహనాలకు జరిమానా విధింపు...



**చిన్న శంకరంపేట ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి)** అనుమతులు లేకుండా మెటీరియల్ సరఫరా చేస్తున్న మూడు వాహనాలను మైనింగ్ అధికారులు పట్టుకొని జరిమానా విధించారు, గురువారం చిన్న శంకరంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మైనింగ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు, ఈ సందర్భంగా మైనింగ్ అసిస్టెంట్ జువాలజిస్ట్ అధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు, ఏర్పాటుచేసి ఇటుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేయడం జరుగుతుందని,ఆయన తెలిపారు,గజ్వేల్ నుండి రహీం టిప్పర్ వాహనంలో కంకర మెటీరియల్ రవాణా చేస్తున్న క్రమంలో ఆ టిప్పర్ కు 22,328 రూపాయల జరిమానా విధించామని రెండు ట్రాక్టర్లకు 40 వేల రూపాయల జరిమానా విధించినట్లు వారు తెలిపారు, ఎవరైనా ప్రభుత్వ అనుమతులు తీసుకొని ఇటుక పట్టి నిర్వహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ ఆర్ఐ లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## జయగిరి గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు మరణం



**–ఆర్థిక సాయం చేసిన పంచాయతీ జేఏసీ నాయకులు...**

**హసన్ పర్తి ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా,హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంచాయతీలో గత 20 సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తున్న రేణుకుంట్ల అయిలయ్య మృతి చెందారు,అతని పార్థివ దేహానికి పూల మాల వేసి.నివాళు లర్పించి,వారికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అయిలయ్యకు భార్య ప్రమీల,ముగ్గురు కుమార్తెలు కలరు వివాహం జరిగినది,ప్రభుత్వం నుండి యాబైలక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించి,కుటుంబసభ్యుల లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి,రోడ్డున పడ్డ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము.సమాధి కర్చుల నిమిత్తం రూ10 000. అందజేశారుఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హరి దాస్యం వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్, కార్యదర్శి అనగాని రవీందర్,కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,జిల్లా అధ్యక్షులు తగరం శివ,మండల అధ్యక్షులు బండి రమేష్,సాయిని శ్రీధర్,కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల.కార్మికుల సంఘం. హసన్ పర్తి మండల నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధనలో టిఎల్ఎం ను ఉపయోగించాలి




**–హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి...**

**హసన్ పర్తి ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి గురువారం హసనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనోపకరణాల కృత్యమేళాను సందర్శించారు.ఈ కార్యక్రమంలో 50 పాఠశాలలకు చెందిన 55 మంది ఉపాధ్యాయులు తెలుగు,గణితం,ఆంగ్లం,సామాన్య శాస్త్రం విషయాలకు సంబంధించిన తమ సొంతంగా తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు.జిల్లా విద్యాధికారి ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధనలో భాగంగా బోధనోపకరణాలను వినియోగించాలి.ఇవి విద్యార్థుల అభ్యాసాన్ని సులభతరం చేస్తాయి. అవగాహన పెంపొందించడమే కాకుండా విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉంటారు అని సూచించారు.ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్,డి.రవికుమార్, డి. రమాదేవి,లక్ష్మీరాజ్యం మరియు న్యాయనిర్ణేతలుగా జిల్లా డీఆర్పీలు బి.చంద్రయ్య,శ్రీపాల్ రెడ్డి, శ్యాంకుమార్,ఆంజనే దేవి, రామన్న,స్వప్న వ్యవహరించారు. కార్యక్రమ అనంతరము ఉత్తమ 10 బోధనోపకరణాలను జిల్లా స్థాయి బోధనోపకరణాల ప్రదర్శనమేలకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి ప్రశంసా పత్రాలను అందజేశారు.పీఎం శ్రీ అసంపర్తి బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లక్షా తొంభై వేల నగదు పహారణ...

**జమ్మికుంట, ఆగస్టు 21( మన వార్త ప్రతినిధి):**
ద్విచక్ర వాహనంలోని ట్యాంక్ కవర్ లో పెట్టిన నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఐ వివరాల ప్రకారం పెద్దంపల్లి గ్రామానికీ చెందిన పొద్దుటూరి శ్యామ్ రెడ్డి అనే వ్యక్తి గురువారం జమ్మికుంట లోని ఎస్బిఐ బ్యాంకుకు వెళ్లి తన ఖాతాలో నుండి రూ. 1,90,000 లు విడిపించుకుని %ూ్రా%15 6644 నంబర్ గల ద్విచక్ర వాహనంలోని ట్యాంక్ కవర్లోని ముందు జిప్ లో పెట్టుకుని తన భార్యని జమ్మికుంట బస్టాండులో బస్సు ఎక్కించి అక్కడి నుండి పాత మార్కెట్ ముందు ఉన్న నందిని కిరాణం షాపు ముందు బండి పెట్టి సరుకులు తీసుకోవడానికి షాప్ లోకి వెళ్లగా అందులో తనకు కావలసిన సరుకులు లేకపోవడంతో పక్క షాపులోకి వెళ్లి సరుకులు తీసుకువచ్చి బండి కవర్లో పెట్టడానికని చూడగా తను పెట్టిన నగదు కనబడక పోవడంతో కంగారుపడి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆ డబ్బులని దొంగిలించారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుహసీఐ తెలిపారు.

## ఆగస్టు 22న బంద్ ను విజయవంతం చేయండి



**– ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**

తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 21, మనవార్త.తెలంగాణ ప్రజలు ఆగస్టు 22న బందును పాటించాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీల ఆగడాలు ఎక్కువ అవుతున్న క్రమంలో గో బ్యాక్ మార్వాడి, గో బ్యాక్ రాజస్థాన్ గుజరాతి అంటూ ఈ నెల 22న తెలంగాణ వ్యాప్తంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ సికింద్రాబాద్ మోడా మార్కెట్ లో దళితుడైన సాయికుమార్ పైన మార్వాడీలు దాడిని ఖండిస్తూ ఈ నెల 22న బంద్ ను ప్రకటించడం జరిగింది. ఈ బంద్ ను తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలోని వ్యాపారస్తులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, కవులు, కళాకారులు, స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం తక్షణమేగ్రామపంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి



**–సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత....**

**వేములవాడ , ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య కుటుంబానికి చెందిన పెంకుటిల్లు గత వారం ,పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్మి కుడు మల్లయ్య దంపతుల ఇల్లు పూర్తిగా వర్షాలకు కూలిపోవడం జరిగింది. రోడ్డుమీదికి వచ్చిన పరిస్థితి ఏర్పడింది.ఎదురు గట్ల మల్లయ్యదంపతుల కుటుంబం పూర్తిగా పేదవారు కావడం వల్ల కూలిపోయిన ఇల్లును మరమ్మత్తులు కూడా చేసుకునే ఆర్థిక స్తోమత లేనివారు ప్రతిరోజు భార్య భర్తలు కూలీ చేసుకుంటూనే బతికే పరిస్థితి కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా అధికార యంత్రాంగం ఆ కుటుంబాన్ని ఇల్లు నిర్మాణానికి సరిపడే ఆర్థిక సహాయం అందించాలని, అలాగే మానవత వాదులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలకవర్గాలకు, అధికార యంత్రంగానికి మండల సిపిఎం పార్టీ పక్షాన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, జిల్లా కలెక్టర్ కి విన్న వించడము జరుగుతుంది.ఈ కార్యక్రమములో, మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురి జాల శ్రీధర్, రైతు సంఘం జిల్లాఅధ్యక్షుడు రామాంచ అశోక్, మరియు రత్నంపేటగ్రామస్తులు, గాజుల పార్టీ రాంబాబు, అత్తెన నరసయ్య, కళ్ళపల్లి కృష్ణమూర్తి, రామంచ ప్రభాకర్, పర్లపెల్లి అంజయ్య, రామంచదుర్గయ్య, మరియు బాధిత కుటుంబము పాల్గొన్నారు

## ఆమనగల్ లో ఏసీబీ దాడిలో పట్టుబడ్డ ఆమనగల్ తహసీల్దార్ లలిత సర్వేయర్ రవి



**కల్వకుర్తి. ఆగస్టు 21. మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు పాస్ బుక్కులో జెండర్ కరెక్షన్ కోసం తహసీల్దార్ లలిత, సర్వేయర్ రవి డబ్బులు డిమాండ్ చేయడం జరిగింది.గతంలో 50వేలు లంచం తీసుకున్నారని, ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలు కావాలని డిమాండ్ చేయడంతో డబ్బులు ఇవ్వడం ఇష్టంలేని రైతు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈరోజు ఏసీబీ అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో దాడిచేసి తహసీల్దార్ లలితను,సర్వేయర్ రవిని అదుపులోకి తీసుకుని విచారించగా..లంచం డిమాండ్ నిర్ధారణ కావడంతో ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.పూర్తి విచారణ జరిపి రిమాండ్ కు పంపిస్తామని రంగారెడ్డి జిల్లా డివిజన్ డిఎస్పీ శ్రీధర్ తెలియజేశారు.ఇదేగాక వీరిపై మరికొన్ని ఫిర్యాదులు ఉన్నాయని,విచారణ చేపడతామని తెలియజేశారు.

## మున్సిపల్ కార్మికులకు ఒక్క పూట పనిని అమలు చేయాలి




**–సీఐటీయూ హసన్ పర్తి మండల మహాసభ పిలుపు...**

**హసన్ పర్తి ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ హసన్ పర్తి మండల 2వ మహాసభ హసన్ పర్తి మండల కేంద్రంలోని విజయ గార్డెన్లో ఈరోజు ఆగస్టు 21న సందెల బిక్షపతి,లింగాల ప్రియాంక, పుట్ట రాజు అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు సిఐటియు మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్ టి.ఉప్పలయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి ఉప్పలయ్య మాట్లాడుతూ.సిఐటియు మున్సిపల్ యూనియన్ గ్రేటర్ వరంగల్ హనుమకొండ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరూ ఒక్క పూట పనిని కోరుకుంటున్నారని,ఇది రాష్ట్రంలో అనేక కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో అమలు జరుగుతున్నది అని, కానీ వరంగల్ కార్పొరేషన్ లో మాత్రం ఎందుకు అమలు చేయరని సీఐటీయూ మున్సిపల్ అధికారుల పట్ల చూపుతున్న వివక్షను, ఖండించాలని, టి ఉప్పలయ్య అన్నారు.వఅదేవిధంగా హార్టికల్చర్, వాటర్ సప్లై, మలేరియా విభాగాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని హసన్ పర్తి మండల రెండవ మహాసభ తీర్మానం చేయడం జరిగింది.అదేవిధంగా ఆల్ హెవీ వెహికల్స్ డ్రైవర్స్ యొక్క పెరిగిన వేతనాలు రూ. 20500/ లు ఏరియర్స్ తో సహా వెంటనే అమలు చేయాలని టి ఉప్పలయ్య అన్నారు. నూతన కమిటీ ఎన్నిక.అనంతరం రాబోయే మూడు సంవత్సరాల కాలం వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలపై పనిచేయడానికి 29 మంది సభ్యులతో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హసన్ పర్తి మండల అధ్యక్షులుగా సందెల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జి పాపయ్య, లింగాల ప్రియాంక,జన్ను రజిత. గౌరవ అధ్యక్షులుగా పుట్ట రాజు, మండల కార్యదర్శిగా బొంకూరి నాగరాజు సహాయ కార్యదర్శులుగా గాదె కుమార్,మేకల కిషోర్, సంఘాల సందీప్,కోశాధికారిగా సంఘాల ప్రణయ్,గౌరవ సలహాదారుగా రేణికుంట్ల కొమురయ్య,కూర సుజాత వీరితోపాటు మరో 15 మందితో మొత్తం 29 మంత్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.


## వరంగల్ లో గ్రామీణ యువత, ముఖ్యంగా ఎస్సీ యువత కోసం వ్యాపార అవకాశాలు కల్పించాలి



**–వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య....**

**వరంగల్ ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):**ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యాపారాలు పెరుగుతున్నాయని,ఇందులో ఎస్సీ యువతకు ఎక్కువ సబ్సిడీలు కల్పించడం వల్ల వారికి వ్యాపారం చేయడం సులభమవుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఎస్సీ ఎస్టీ హబ్ ఉన్న వరంగల్ లో ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా యువతకు శిక్షణ, నైపుణ్యాలు,మార్కెట్ అవకాశాలు,ప్రభుత్వ కొనుగోళ్లలో భాగస్వామ్యం కల్పిస్తే యువత ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ప్రధాని ముద్రా యోజన ( పి ఎం ఎం వై) పథకం ద్వారా వడ్డీ లేకుండా 20 లక్షల రూపాయల వరకు రుణాలు లభ్యమవుతున్నాయని తెలిపారు.అయితే,వరంగల్‌లో ఇన్నోవేషన్ కోసం అవసరమైన ఇంక్యుబేషన్ సెంటర్ లేకపోవడంపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిరాశ వ్యక్తం చేశారు.వరంగల్ లో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు



**హసన్ పర్తి ఆగస్టు21(మనవార్త ప్రతినిధి):**హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు ప్రాంతంలో గల ఎస్ఆర్ఎస్ పి కెనాల్ రోడ్డుపై అక్రమంగా నిర్మించిన పలు నిర్మాణాలను ప్రభుత్వం అధికారులు గురువారం తొలగించారు.చింతగట్టు క్యాంపు నుండి పలివెల్పుల గ్రామం దిశగా వెళ్లే ఎస్ఆర్ఎస్ పి కెనాల్ రోడ్డు స్థలాన్ని కొందరు ఆక్రమించి, దానిలో షెడ్ లు వేసి ప్రైవేట్ వ్యాపారం చేస్తున్నారు.దీనిని గ్రహించిన ఎస్ఆర్ఎస్ పి అధికారులు గురువారం రెవిన్యూ, పోలీస్ ప్రభుత్వ అధికారుల సహాయంతో అక్రమంగా నిర్మించిన షెడ్ లను జేసీబీ ల సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఇ రాజు,ఏఇ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఫాజిల్, కాకతీయ యూనివర్సిటీ సబ్ ఇన్ స్పెక్టర్ రవీందర్, ఇతర అధికారులు కూల్చివేతలో పాల్గొన్నారు.ఎస్ఆర్ఎస్ పి స్థలాన్ని ఎవరు ఆక్రమించిన క్రిమినల్ చర్యలు ఉంటాయని ఇరిగేషన్ డిఇ రాజు హెచ్చరించారు.